# GREATER HYDERABAD MUNICIPAL CORPORATION

NEWS CLIPPINGS

Eenadu

11 SEP 2013

## అంతర్జాతీయ గుర్తింపునకు చక్కటి అవకాశం

**వచ్చే ఏడాది నగరంలో మెట్రో పోలీస్ ప్రపంచ కాంగ్రెస్ ● పట్టణాభివృద్ధిపైనే ప్రధాన చర్చ**



మెట్రో పోలీస్ ప్రతినిధులతో సమావేశమైన కమిషనర్, మేయర్

ఈనాడు, హైదరాబాద్: భాగ్య నగరం మరో అంతర్జాతీయ సదస్సుకు వేదిక కానుంది. మెట్రో పోలీస్ ప్రపంచ కాంగ్రెస్ నిర్వహణ వల్ల హైదరాబాద్ నగరానికి అంతర్జాతీయంగా గుర్తింపు పొందేందుకు చక్కటి అవకాశం లభిస్తుందని పట్టణ పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.కె.జోషి పేర్కొన్నారు. 2014 అక్టోబరు 6 నుంచి వరకూ జరిగే ఈ సదస్సుకు న్యూయార్క్, టోక్యో, సియోల్ తదితర నగరాలకు చెందిన మేయర్లతోపాటు పట్టణ ప్రభుత్వ ప్రతినిధులు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సులో రానున్న రోజుల్లో చేపట్టనున్న ప్రాజెక్టులు, కొత్త ఆవిష్కరణలు, అభిప్రాయాలను పంచుకోవడం జరుగుతుందని వెల్లడించారు. మెట్రో పోలీస్ జనరల్ సెక్రటేరియట్(పారిస్ ప్రాంతం)కు చెందిన నలుగురు ప్రతినిధులు మంగళవారం హైదరాబాద్‌కు వచ్చారు. మెట్రోపోలీస్ డైరెక్టర్ ఆఫ్ ఇండియా(సిడ్నీ) సునీల్ దూబే, అంతర్జాతీయ వ్యవహారాల మేనేజర్(బార్సిలోనా) ఏంజెస్ బిక్‌ఆర్ట్, అంతర్జాతీయ మీడియా, ప్రచార అధికారి(బార్సిలోనా) థెరిస్సా ఓలివర్, మెట్రో పోలీస్ అధ్యక్షుని సలహాదారు (ప్యారిస్) మేరీ క్రిస్టిన్ బోర్జియోస్‌లు పట్టణ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శులు ఎస్.కె.జోషి, అదర్ సిన్హాలను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా జోషి మాట్లాడుతూ ఈ సదస్సుకు 2వేల మంది ప్రతినిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. అనంతరం సభ్యుల బృందం నగర మేయర్ మాజిద్ హుస్సేన్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సదస్సు నిర్వహణ జీహెచ్ఎంసీకి ఎంతో గౌరవం కలిగించే అంశమన్నారు. సదస్సుకు అవసరమైన పనుల నిర్వహణకు అనుమతుల కోసం ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. నగర కమిషనర్ ఎం.టి.కృష్ణబాబు మాట్లాడుతూ మెట్రో పోలీస్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, జీఎచ్ఎంసీ సంయుక్తంగా సదస్సును నిర్వహిస్తాయన్నారు. 'అందరికీ పట్టణాలు' అనే అంశం సదస్సు ప్రధాన ఉద్దేశమన్నారు. రవాణా, గృహ నిర్మాణ అవసరాలు, మురికివాడల అభివృద్ధి, తదితర అంశాల గురించి ఎన్నికైన ప్రజా ప్రతినిధులుసదస్సులో చర్చిస్తారని ఆయన తెలిపారు.

Vaartha

## మెట్రోపాలిస్ బృందంతో మున్సిపల్ అధికారుల సమావేశం



అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న మెట్రోపాలిస్ అధికారులు

**హైదరాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** ప్రపంచదేశాల ప్రతినిధులు నగరానికి రావడం ఇదో మంచి అవకాశమని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని నగరానికి మరింత అభివృద్ధి చేసుకునేందుకు ప్రయత్నం చేయాలని ఎంఎయుడి ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.కె.జోషి అన్నారు. మంగళవారం జనరల్ సెక్రటేరియేట్ మెట్రోపాలిస్, ప్రసిడెన్సీ ఆఫ్ మెట్రోపాలిస్ పారిస్ రీజన్ చెందిన నలుగురు ప్రతినిధులు ప్రిన్సిపల్ సెక్రటరీ, అదర్ సిన్హా, జిహెచ్ఎంసి కమిషనర్ ఎంటి కృష్ణబాబుతో కలిసి సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారు మెట్రోపాలిస్ సదస్సుకు 'సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. సిడ్నీ డైరక్టర్ ఫర్ ఇండియా సునిల్ డుబే, బార్కిలోనా మేనేజర్ ఇంటర్నేషనల్ రిలేషన్ ఆగ్నెస్ బిక్‌కార్ట్, బార్కొనా ఇంటర్నేషనల్ మీడియా క్యాంపేయిన్ ఆఫీసర్ తెరేసా ఓలివర్, అడ్వయిజర్ టూ ది ప్రసిడెంట్ మెట్రోపాలిస్ క్రిస్టియన్ బోర్గోస్‌తో కలిసి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అక్టోబర్ 6 నుంచి 10వ తేది మధ్య జరిగే అంతర్జాతీయ సదస్సుకు సంబంధించిన అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రపంచ వ్యాప్తంగా రెండు వేలకు పైగా ప్రతినిధులు హాజరవ్వనున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిం ఎం.కె.జోషి మాట్లాడుతూ ప్రపంచ దేశాల ప్రతినిధులు నగరానికి రావడం ఎంతో మంచి అవకాశమని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మేయర్, కమిషనర్‌లు ఆ ప్రతినిధులు జిహెచ్ఎంసికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాప్-2011 తరువాత రెండవ అత్యంత ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ మొదటి కాంగ్రెస్ సదస్సును వచ్చే యేడాది అక్టోబర్-2014 జరగనుంది. దీని కోసం అన్ని ఏర్పాటు చేస్తామని, ఇక్కడి వచ్చే ప్రతినిధులు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూస్తామని మేయర్ మహ్మమద్ మాజిద్ హుస్సేన్ తెలిపారు. కమిషనర్ కృష్ణబాబు మాట్లాడుతూ మెట్రోపాలిస్, భారతప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్, జిహెచ్ఎంసిలు సంయుక్తగా నిర్వహించనున్నట్లు తెలిపారు.